526) దేశి

ప॥ హరి నీవే సర్వాత్మకుడవు। యిరవగు భావన యియ్యగదే॥

చ॥ చూడక మానవు చూచేటి కన్నులు। యెడనేవైనా యితరములు।
నీడల నింతా నీరూపము లని। యీడువడని తెలివియ్య గదే॥

చ॥ పారక మానదు పాపపు మనసిది। యీ రసములతో నెందైనా।
నీరజాక్ష యిది నీ మయమే యని। యీ రీతుల తలపియ్యగదే॥

చ॥ కలుగక మానవు కాయపు సుఖములు। యిల లోపల గల వెన్నైనా।
అలరిన శ్రీవేంకటాధిప నీకే। యిలనర్పితమను యిహ మియ్య గదే॥